# బాల సంజీవని

(నాటికల సంపుటి)



రచన

సాహిత్యశ్రీ. 'లక్ష్మణరేఖ' ఎన్. గోపాలకృష్ణ

చిత్ర నిర్మాత, దర్శకులు

# బాల సంజీవని

రచన

'లక్ష్మణరేఖ' సాహిత్యశ్రీ నిట్టల గోపాలకృష్ణ, బి.యస్సి.

# బాల సంజీవని

## నిట్టల గోపాలకృష్ణ

సర్వహక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ : సర్వధారి నామ సం॥, కార్తిక మాసం.
నవంబర్, 2008

ద్వితీయ ముద్రణ : వికృతి నామ సం॥, చైత్ర మాసం.
ఏప్రిల్, 2010

ప్రతులు : 1000

వెల : రూ. 40/-

**ప్రతులకు :**

**విశాలాంధ్ర, ప్రజాశక్తి**

**శ్రీ సాయి మూవీస్ ప్ర. లి.**
26, శ్రీరామ అపార్ట్‌మెంట్స్,
శ్రీనివాసపురం,
రామంతపూర్, హైదరాబాద్-500 013. ఆం.ప్ర.
ఫోన్ : 040-27037088, 9848387141

**డి.టి.పి. :**
**చెరుకుపల్లి నాగలక్ష్మి**
**సెల్ : 9908084797**
**ముద్రణ :**

**కృష్ణానంద, కళావపూర్ణ**

**డా॥పోతుకూచి సాంబశివరావు**

# అభినందన

మిత్రులు గోపాలకృష్ణ సుప్రసిద్ధ సినీ దర్శకుడు. బాల సాహిత్య రంగంలో, మూడడుగులు వామనుడు కోరినట్లు అడుగుపెట్టారు. ఈ పుస్తకంలో గోవు గురించి బాగా చెప్పారు. గోవు నిజంగా జాతీయ జంతువు. పంచగవ్యాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. గోవు శ్రీకృష్ణుని (రచయిత గోపాలకృష్ణుని) జీవితంలో భాగస్వామి. గోరూపంలో సర్వదేవతలు చోటుచేసుకున్నాయి. గోవు భారతీయులకేకాక యావత్ ప్రపంచానికి ఉపయోగపడుతుంది.

జాతీయ నాయకులు పూర్వం నీతి నిజాయితీగల దేశభక్తులు. అవినీతి తెలియదు వారికి. ఈనాటి మానవ జీవితం దుర్భరం. భారతీయులు మళ్ళీ పూర్వ సంప్రదాయంలో అడుగుపెట్టాలి అని బాలలకు బోధించాలనే రచయిత ప్రయత్నం మెచ్చుకోదగ్గది. ***'అహింసా పరమోధర్మః'*** పేరుతో ఆవు-పులి కథను నాటకీయం చేయడం అద్భుతంగా వుంది. బాలల కోసం రాసిన ఈ పుస్తకం హర్షదాయకం. బాలల గురించి ఎక్కువ పుస్తకాలు లేవు. గోపాలకృష్ణగారి ఈ పుస్తకం అందరికీ ఆదర్శనం కావాలి. ఈ రచనతో మరొకసారి 'సాహిత్యశ్రీ' బిరుదును సార్థకం చేసుకున్నారు. బాలల సినిమాలను కూడా ఈయన నిర్మించి దర్శకత్వం వహించారు. ఈయన దర్శకత్వంలో వచ్చిన 'భలే అమ్మాయిలు' సినిమాకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినోదపు పన్ను రద్దు చేసింది. ఇది ఆయన బాలలకోసం చేసిన కృషి ఫలితం.

**తేది: 05.11.2008** **పోతుకూచి సాంబశివరావు**

# ఇది సంస్కారాల సంజీవని

"పుస్తకం మనస్సును శాంతపరుస్తుంది; చల్లని మాటలు చెబుతుంది; సందేహాలను తీరుస్తుంది; ధైర్యాన్ని కలిగిస్తుంది; తల్లిదండ్రులవలె, పెద్దలవలె సదుపదేశం చేస్తుంది".

శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు పుస్తకాన్ని గురించి ఓ గీత పద్యంలో చెప్పిన భావమిది. అయితే పుస్తకంలోనిది పుస్తకంలో ఉండరాదు; అది మస్తకంలో చేరాలి. అందుకే ఇతరుల చేతికి వెళ్ళిన ధనం పుస్తకంలోని విద్య మనకందుబాటులో ఉన్నాయనుకోరాదని ఓ సంస్కృత శ్లోక సారాంశం. విద్య రానివాడు వింత పశువన్న సామెత అందరికీ తెలిసిందే.

ఇలా ఎన్నో! సూక్తులు మనకు కనిపిస్తున్నాయి; వినిపిస్తున్నాయి. పాఠ్యాంశాలలో భాగంగా సంస్కారాలు నీతి సందేశాలు అందించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలందరు అంగీకరిస్తున్న విషయమే. అందుకే ఒకప్పటి పాఠ్యాంశాలలో నీతిశాస్త్రముండేది.

ఇప్పుడు మళ్ళీ అందరూ సదాచారం, నీతిశాస్త్రం పదవ తరగతివరకు విద్యార్థులకొక పాఠ్యాంశ్యంగా ఉండాలని నొక్కి చెబుతున్నారు. కాని ఇంకా క్రియాశీలమైన పని జరగడం లేదు.

అందుకే బాలబాలికలకు సంస్కారాలందించడానికీ, నీతిపద్యాలనూ, దేశభక్తి గేయాలనూ, చిన్నచిన్న కథలనూ, చిట్టి నాటికలనూ రచయితలు సొంతంగా అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే సాహిత్యశ్రీ ఎన్.గోపాలకృష్ణగారు ఈ బాలసంజీవని రచించారు.

ఇందులో మొత్తం 8 అంశాలున్నాయి. గాంధీజీ సూక్తులు అనే శీర్షిక క్రింద ఒక వంద అంశాలున్నాయి. ఇవన్నీ ఏకవాక్యాంశాలే.

ఇవన్నీ బాలబాలికలకే కాదు, అందరి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసేవి.

ఇలా ఎనిమిది అంశాలున్న ఈ బాల సంజీవని ఆంజనేయుడు ఆనాడు తెచ్చిన సంజీవని కొండ వంటిదే. కొండంత అర్థాన్నిచ్చినా - పరమార్థాన్నిచ్చినా సంజీవని ఓ చిన్న మొక్క కదా! లేకపోతే ఓ పుల్ల కదా! ఈ పుస్తకం అంత చిన్న మొక్కే. కాని ఇది బాలబాలికల మనస్సులలో అమృతాన్ని నింపుతుంది. వారిని దివ్య దేశభక్తులుగా నిర్మాణం చేస్తుంది. ఇటువంటి సాహిత్యం ఇంకా ఇంకా సృష్టించి తెలుగు బాల సాహిత్యాన్ని రచయిత సుసంపన్నం చేస్తారని ఆశిస్తూ ఈ గ్రంథానికి స్వాగతం పలుకుతున్నాను.

భాగ్యనగర్ **ఆచార్య కసిరెడ్డి**

07.11.2008. **అధ్యక్షులు, జాతీయ సాహిత్య పరిషత్**

# ఆబాల'గోపాల' నవజీవని

పాశ్చాత్యానుసరణ వెల్లువలో కొట్టుకొనిపోతున్న నేటి సమాజంలో, ఆ విష సంస్కృతీ వాయువులకు వాడిపోతున్న సుమబాలలైన భావితరాలకి నైతిక విలువల అమృతధారలతో నిజమైన జీవన విలువలను తెల్పే ప్రయత్నం చేశారు 'సాహిత్యశ్రీ' ఎన్.గోపాలకృష్ణగారు ఈ చిన్ని పొత్తంలో.

అమ్మ పొత్తిళ్ళలో నుండి సమాజపు ఒత్తిళ్ళలోనికి అడిగిడి వాణిజ్య విశ్వ కంటకాలమధ్య, పాశ్చాత్య ధోరణులతో కొనసాగుతున్న టి.వి. మాధ్యమ కార్యక్రమాల ఆటుపోట్లకు గురి అవుతున్న నేటి బాలలకు, అర్థమయ్యేరీతిలో అలతి అలతి పదాలతో, అందంగా, ఆత్మీయంగా, ఎన్నో విషయాలను చర్చించారు రచయిత.

'సంజీవని' అంటే 'మంచి జీవితాన్ని ఇచ్చేది' అని అర్థం. నైతికంగా, ధార్మికంగా, ఆదర్శవంతమైన జీవన సరళిని బాలలకు అందించే ప్రయత్నంలో శ్రీ గోపాలకృష్ణగారు కృతకృత్యులయ్యారు ఈ పుస్తకంలో. మొదటి శీర్షిక "తల్లి-తండ్రి, గురువు-దైవం"లో పెద్దవాళ్ళను ఎలా గౌరవించాలి? ఎందుకు గౌరవించాలి? కుటుంబ అనుబంధాలతోబాటు గురువుపట్ల శిష్యులకు ఉండవలసిన గౌరవ ప్రపత్తులను చక్కటి సంభాషణ రూపంలో సాగుతూ, సహజంగా దర్శకులు కావడంవల్ల అందమైన నాటికగా మలిచారు రచయిత.

తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సామెతలు, జాతీయాలు, నుడికారాలు, లోకోక్తులను, వాటి వివరణను అత్యంత సులభశైలిలో సూక్తులపేరుతో అందించి, హరిశ్చంద్రుణ్ణి, గాంధీ మహాత్ముడిని ఉటంకిస్తూ గాంధీజీ సత్యవ్రతాన్ని 'నిజం నిప్పులాంటిది' అన్న సామెతకు అన్వయించడం రచయిత ప్రతిభకు తార్కాణం. ఈ సందర్భంలోనే వేమన, సుమతి శతకాలను పోతనగారి పద్యాలను చదివితే తప్పక వ్యక్తి వికాసం, వ్యక్తిత్వ వికాసం కల్గుతుందని మార్గదర్శనం చేయడం ముదావహం.

సినిమా పాటలతో పాఠశాల వార్షికోత్సవాలు జరుగుతున్న నేటి సమాజంలో, ఇలాంటి ఇతివృత్తాలతో నాటికలుగా ప్రదర్శిస్తే, పసి హృదయాలలో, పసిడి మొలకల వంటి సదాచారపు ప్రవృత్తి పెంపొందుతుందని ఆశిస్తూ...

గోపాలకృష్ణగారికి, వారి అభ్యుదయ మార్గదర్శనానికి అక్షరాభివందనములను అర్పిస్తూ...

**- *సాధన నరసింహారావు***

# నా మాట

'మొక్కై వంగనిది మానై వంగునా?' - వంగదు అని అర్థం అందులోనే వుంది. ఈ భావన బాలల గురించి చెప్పాలని నా ఉద్దేశం. చిన్నతనంలోనే పిల్లలకు నీతి, నియమం; మంచి-చెడు; చేయదగినవి-తగనివి; నేర్చుకోవలసినవి, నైతిక విలువల గురించి అన్నీ చెప్పాలి. బాలలంటే 14 సం॥ల లోపు వయస్సు గలవారు. వారి వయస్సులో పెద్దబాలశిక్షలాంటి వాటిని నూరిపొయ్యాలి. ఆ వయస్సు దాటితే వారు అలాంటి వాటిని తెలుసుకోవడం కష్టం. ఆ వయస్సులోనే వాళ్ళకి అన్నీ అబ్బుతాయి. ముదిరిన తర్వాత ఎక్కడం కష్టమని తెలుసుకోవాలి.

అందుకే నాకు ఈ పుస్తకం రాయాలనిపించింది. ఇది పెద్ద గ్రంథం కాదు. పెద్దగా నా కవిత్వం చెప్పాలని కాదు. నాకు నిజంగా కవిత్వం రాదు. సినిమా పాటలు రాశాను. సినిమా కథలు రాశాను. డొలాగ్స్ రాశాను. అంతేకాని ఇలాంటి ప్రయత్నం ఇదే మొదటిసారి. సినిమారంగంలో 1961లో ప్రవేశించి 1975లో లక్ష్మణరేఖ సినిమా. ఇంకా ఎన్నో సినిమాలను, డాక్యుమెంటరీలను తీశాను. దర్శకత్వం చేశాను. 'వందేమాతరం' అనే పుస్తకాన్ని రాశాను. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రింటు చేయిస్తున్నారు. త్వరలో రానుంది. ఇంతకుముందు పిల్లలకు ఆవు గురించి తెలియాలని 'కామధేనువు' డాక్యుమెంటరీ సినిమా తీశాను. నంది అవార్డు వచ్చింది.

దీనిలోని అంశాలను విడివిడిగా వ్రాశాను. ఏదో సందర్భంలో కమలాకర భారతీదేవిగారితో ప్రస్తావించి, మీ స్కూలు పిల్లలచేత 'ఆవు-పులి' నాటిక వేయించండని అన్నాను. ఇవన్నీ చూసి, 'బాగున్నాయి పిల్లలకు ఉపయోగిస్తాయి. పుస్తకం ప్రింటు చేయిస్తాను. నాకివ్వండి' అన్నారు.

ఈ పుస్తకం బాలల జన్మదినోత్సవ సందర్భంగా కమలాకర్ లలిత కళాభారతి సంస్థ ద్వారా ఆవిష్కరింపబడుతోంది.

వీటి రచనలో నాకు ఎంతో సహకరించిన, సూచనలిచ్చిన, సలహాలిచ్చిన, ప్రోత్సహించిన మిత్రులకు నా ధన్యవాదాలు. ముఖ్యంగా డా॥బి.వి.యస్.మూర్తిగారికి, తాడాల నిబ్బరాజు గారికి నా కృతజ్ఞతలు. అలాగే ఈ గ్రంథ ముద్రణకు సహకరించిన భారతీదేవిగారికి, తమ అమూల్య అభిప్రాయాలను అందించిన డా॥ పోతుకూచి సాంబశివరావు గారికి, ఆచార్య కసిరెడ్డి గారికి ఆంజనేయరాజుగార్కి, నరసింహారావు గార్కి నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకం పిల్లలకు టానిక్ వంటిది. ఈ సిరీస్‌లో ఇంకా పుస్తకాల్ని రాయాలని సంకల్పం.

భవదీయ

**సాహిత్యశ్రీ ఎన్.గోపాలకృష్ణ**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | తల్లి–తండ్రి–గురువు–దైవం | 1 |
| 2. | సూక్తులు | 6 |
| 3. | గాంధీజీ సూక్తులు | 12 |
| 4. | గాంధీజీతో ముఖాముఖి - 1940 | 18 |
| 5. | స్వర్గంలో మన జాతిరత్నాలు | 24 |
| 6. | ఆంధ్రప్రదేశ్ అవతరణ | 30 |
| 7. | కామధేనువు | 34 |
| 8. | అహింసా పరమో ధర్మః | 40 |

# తల్లి - తండ్రి, గురువు - దైవం

| | |
|---|---|
| **గురుర్ బ్రహ్మః గురుర్ విష్ణుః** | **మాతృదేవోభవ** |
| **గురుర్ దేవో మహేశ్వరః** | **పితృదేవోభవ** |
| **గురు స్సాక్షాత్ పరబ్రహ్మః** | **గురు దేవోభవ** |
| **తస్మై శ్రీ గురవే నమః** | **అతిథి దేవోభవ** |

గురువు : పిల్లలూ! మీరు స్కూల్‌కు ఎందుకెళ్తారు?

విద్యార్థి : చదువుకునేందుకు

గురువు : స్కూల్లో మీకు చదువు చెప్పేదెవరు?

విద్యార్థి : మాస్టారు

గురువు : ఆయన మీకు చదువు చెప్పి, మీ బాగోగులు కోరి, మీ భవిష్యత్‌కి పునాది వేసి, మీకు జ్ఞానాన్ని బోధించి, మీకు తెలియనివి తెలిసేలా చేసి, మీ జీవితాలకు బంగారు బాటలు వేయాలని పాటుపడేది మీ గురువే కదా!

విద్యార్థి : అవును

గురువు : అందుకే వారిని గౌరవించడం మన కర్తవ్యం - వారు లేకపోతే మనకు మార్గ దర్శకులెవరు? ఇంటి దగ్గర తల్లిదండ్రులు మన బాగు కోరితే, బడిలో గురువు మనకు విద్యాబోధన చేసి, మన బాగును కోరతారు.

విద్యార్థి : గురువు గారు మమ్మల్ని తిడితే? కొడితే?

గురువు : ఎందుకు తిడతారు? ఎందుకు కొడతారు? ఎందుకు కోప్పడతారు? మీ కోసమే. మీరు తప్పు చేస్తే, ఆ తప్పును

సరిదిద్దడానికి అదొక పద్ధతి కనుక – ఆయనకు పనిలేక, తోచక మిమ్మల్ని తిట్టరు కదా! మనం ఏమి తప్పు చేసాం? గురువుగారు ఏమి చెప్పారు అని మీరు తెలుసుకొని, దానిని సరిదిద్దుకొని మళ్లీ అలాంటి తప్పు చేయకుండా వుండాలని మీరు నేర్చుకోవాలి.

విద్యార్థి : భయం మంచిదా? భక్తి మంచిదా?

గురువు : భయం ఉంటే తప్పు చేయరు. భక్తి ఉంటే మాట వింటారు. భయం, భక్తి రెండూ ఉండాలి. ఇంటిదగ్గర తల్లిదండ్రులంటే, బడిలో గురువంటే భయభక్తులుంటే, జీవితంలో మీరు పైకొస్తారు. రాణిస్తారు.

విద్యార్థి : పెద్దలంటే ఎవరు? వారిని ఎలా గౌరవించాలి?

గురువు : నీకంటే వయస్సులో పెద్దవాళ్ళు నీకు పెద్దలే. నీకంటే విద్యాధికులు నీకు పెద్దలే. ఒక్కొక్కచోట వయస్సులో నీకంటే చిన్నవాళ్ళయినా విద్యాధికులయితే, ప్రావీణ్యతను సంపాదించిన వారైతే వాళ్ళు పెద్దల క్రిందే లెక్క.

విద్యార్థి : బంధువులు, మిత్రులలో ఎవరు గొప్ప?

గురువు : అందరినీ గౌరవించాలి. మన బాగుకోరే వారిని మనం గౌరవించడం మన ధర్మం. డబ్బుంటే బంధుమిత్రులు చేరువవుతారు. వారిని జాగ్రత్తగా గమనించాలి. డబ్బు కోసమే వారు మనదగ్గరకొస్తున్నారంటే వారిని దూరంగా ఉంచాలి. అంతేగానీ వారిని అమర్యాద చేయకూడదు.

విద్యార్థి : తల్లిదండ్రులు ముఖ్యమా? గురువు ముఖ్యమా?

గురువు : ఇంటిదగ్గర తల్లిదండ్రులు, బడిలో గురువు ముఖ్యం.

తల్లీతండ్రీ నీ బాగునుకోరి నీకు తిండి, బట్ట, పుస్తకాలు కొనిచ్చి, నీ ఆరోగ్యం గురించీ, మంచిచెడ్డలు చూసి, నీకు దారిచూపుతారు.  కాబట్టి వాళ్ళను నువ్వు గౌరవించాలి. వాళ్ళు లేకపోతే నిన్ను ఎవరు పట్టించుకుంటారు? నువ్వు ఎవరికి కావాలి?

విద్యార్థి : అవును సార్!

గురువు : మరి గురువు? విద్యాభివృద్ధి కోరి, నీకు అన్నివిధాలా సలహాలిచ్చి, నువ్వు ఎదిగేలా చూస్తారు.  అందుకే వారిని గౌరవించాలి.  తల్లిదండ్రులు, గురువు ఎవరికీ ఎవరూ తీసిపోరు.  నీకందరూ ముఖ్యమే.

విద్యార్థి : గౌరవించడం అంటే...

గురువు : వాళ్ళు చెప్పినట్లు చెయ్యడమే.  వాళ్ళు చేసినట్లు చెయ్యకండి. కనిపిస్తే లేచి నిలబడండి.  నమస్కరించండి.  తల్లిదండ్రుల్ని, గురువుల్ని, పెద్దల్ని గౌరవించడం మన సంస్కారం, సంస్కృతి.  అదే మీకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుంది.  మీ అమ్మా నాన్న, వాళ్ళ అమ్మా నాన్నలను, వారి పెద్దలను ఎలా గౌరవిస్తారో మీరు గమనించే ఉంటారు. అదే పాఠం మీరు నేర్చుకోవాలి.

విద్యార్థి : మా నాన్న మా తాతను గౌరవించడంలేదు సార్!

గురువు : మీ నాన్నకు మీరు పాఠం చెప్పాలంటే, మీరు మీ తాతను, తండ్రిని గౌరవించి వారిని బాగా చూసుకోండి.  మీకే మంచిది.  వారి ఆశీర్వచనాలుంటాయి.

విద్యార్థి : దేవుడిని పూజిస్తాం కదా! మరి తల్లిదండ్రులు?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2115**

* * *

Read other books of N. Gopala Krishna @

http://kinige.com/kbrowse.php?via=author&name=Lakshmana+Rekha+N.+Gopalakrishna&id=156